క్లుప్తంగా

19న సర్వసభ్య సమావేశం

కనగల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 19న ఎంపీపీ కరీం పాష అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కట్టంగూర్ : మండలంలోని బాస్కర్లబాయి గ్రామానికి చెందిన బాషపాక సుమలతకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.20వేల విలువ గల చెక్కును ఆదివారం జెడ్పీటీసీ తరాల బలరాములు అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ చిన్నపాక పరుశు రాములు, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు పాలడుగు హరికృష్ణ, ఎంపీటీసీ ఎడ్ల పురుషోత్తంరెడ్డి, బీరెల్లి ప్రసాద్, నల్లమాద సైదులు, కత్తుల దేవేందర్, కిరణ్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల కారణంగా సోమవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 2 గంటల వరకు కోర్టు, కలెక్టర్ బంగ్లా, స్కాట్‌హాల్, ప్రకాశం బజార్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

నల్లగొండ టౌన్ : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు కందుకూరి సోమన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీశైలం మాదిగ, ఆడెపు నాగార్జున, మేడి శంకర్, శ్రీను, బొజ్జ చిన్న, గోపాల్, రవీందర్, దేవయ్య, సైదీష్, మహేష్, శ్రీనివాస్, నాగరాజు, రాములు, ఉపేందర్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నేత పుట్ట సత్తయ్యకు కన్నీటి వీడ్కోలు

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు, చందుపట్ల మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ పుట్ట సత్తయ్య అంత్యక్రియలు చందుపట్ల గ్రామంలో ఆదివారం ముగిశాయి. అంతిమ యాత్రలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అనంతుల శంకర్, కందాల ప్రమీల, తుమ్మల వీరారెడ్డి, మర్రి వెంకటయ్య, బొజ్జ చిన వెంకులు, రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, వంటిపాక కృష్ణ, కొప్పుల అంజయ్య, తాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉయ్యాల యాదయ్య(52) అనారోగ్యంతో మృతి చెందాడు. యాదయ్య మృతదేహాన్ని ఆదివారం నార్మాక్స్ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, గుత్తా భరత్‌రెడ్డి, ఉయ్యాల లింగయ్య, శంకరయ్య, నర్సింహ పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన జీడిమడ్ల మైసయ్య, మునుగోడుకు చెందిన దొమ్మాటి పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాలను ఆదివారం గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందించాడు. ఆయన వెంట పందుల మల్లేష్, యాట రవితేజ, జీడిమడ్ల వెంకటేష్, శ్రీను, దొమ్మాటి నర్సింహ, బొల్లం సైదులు, బొల్లోజు ప్రశాంత్, కర్నాటి రాజు, చెరుపల్లి మధు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

చండూరు : గట్టుప్పల శివారులో నిర్మించతలపెట్టిన కాంతి ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఫార్మా వ్యతిరేక అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ కర్నాటి మల్లేషం తెలిపారు. ఆదివారం గట్టుప్పల్‌లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫార్మా కంపెనీతో ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలో బొల్ల శివశంకర్, ఇడం కైలాసం, భీమగాని మహేష్‌గౌడ్, చాపల మారయ్య, రబ్బాని, భీమనపల్లి రమేష్, రాపోలు సత్తయ్య, సామల యాదయ్య, మల్లేశం, మహ్మద్ కృష్ణ, సత్తయ్య, అంజయ్య, అబ్బయ్య, రాఘవేంద్ర, రమేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

19న రైతు దీక్ష

చిట్యాల : రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న కలెక్టరేట్ ఎదుట బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టనున్న రైతు దీక్షను విజయవంతం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

పల్లె దవాఖానాలతో తీరిన తిప్పలు

- సరిపడా సిబ్బందిని నియమించిన రాష్ట్ర ప్రభుత్వం
- గ్రామాల్లో అందుతున్న మెరుగైన వైద్యం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



గట్టుప్పలలోని పల్లె దవాఖానాలో రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

చండూరు : ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ఇటీవల పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసింది. దీంతో పల్లెవాసులు వైద్యం కోసం కిలోమీటర్ల దూరం పోవాల్సిన అవసరం లేకుండా గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందుతోంది. గతంలో గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్ల ద్వారా ప్రాథమిక చికిత్స అందించేవారు. వాటి స్థానంలో పల్లె దవాఖానాల ఏర్పాటు చేసి అన్నివేళల వైద్యం అందిస్తున్నారు. పల్లె దవాఖానాల్లో ఎంబీబీఎస్, బీఎస్సీ నర్సింగ్, బీఎంఎస్ అర్హత కలిగిన వారిని ప్రభుత్వం నియమించింది. వీరికితోడు ఓ ఏఎన్ఎం, ఆశ వర్కర్లు అందుబాటులో ఉంటారు. వీరంగా గ్రామాల్లో ప్రతినిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటూ రోగులకు వైద్యం అందిస్తున్నారు. చిన్నచిన్న జ్వరాలు, నొప్పులు, బీపీ, షుగర్, దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్షలు, చికిత్స చేస్తూ ఉచితంగా మందులు అందజేస్తున్నారు. దీంతో పల్లె దవాఖానాలకు వచ్చే రోగుల సంఖ్య పెరుగుతోంది.

తీరనున్న గదుల సమస్య..

పల్లె దవాఖానాలకు బిల్డింగ్‌ల కొరత వేధిస్తోంది. వైద్యం అందించేందుకు వైద్యులు సిద్ధంగా ఉన్నా వసతి లేక ఇబ్బంది పడుతున్నారు. దవాఖానాలకు గ్రామాల్లో ఒకే గది ఉండడంతో రోగులు, సిబ్బంది అసౌకర్యానికి గురవుతున్నారు. దీంతో గదుల కొరత తీర్చేందుకు జిల్లావ్యాప్తంగా 84 సబ్ సెంటర్లను నిర్మించేందుకు ప్రభుత్వం రూ.20 లక్షల చొప్పున నిధులు విడుదల చేసింది. ఇప్పటికే కొన్ని కేంద్రాల నిర్మాణం కొనసాగుతుండగా, మరికొన్ని కేంద్రాలకు స్థల సేకరణ జరుగుతోంది.

నల్లగొండ డివిజన్ వ్యాప్తంగా ..

నల్లగొండ డివిజన్ వ్యాప్తంగా 77 పల్లె దవాఖానాలు ఉండగా జిల్లా వ్యాప్తంగా 195 పల్లె దవాఖానాలు ఉన్నాయి. అన్ని పల్లె దవాఖానాల్లో సరిపడా సిబ్బందిని ప్రభుత్వం నియమించింది.

చండూరు, గట్టుప్పలలో..

చండూరు, గట్టుప్పల మండలాల పరిధిలో 14 పల్లె దవాఖానాలు ఉన్నాయి. అన్ని దవాఖానాల్లో సరిపడా సిబ్బంది ఉండడంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోంది. దీంతో పల్లెవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పల్లెవాసులకు మెరుగైన వైద్యం

రాష్ట్ర ప్రభుత్వం పల్లెవాసులకు మెరుగైన వైద్యం అందించేందుకే పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసింది. గతంలో దూరంగా ప్రయాణం చేసి వైద్యం చేయించుకోవాల్సి వచ్చేంది. ఎంబీబీఎస్ వైద్యులతో గ్రామాల్లోనే వైద్యం పొందడం గొప్ప విషయం.



–పెంద్యాల గీత, గుండ్రపల్లి

ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం

పల్లె దవాఖానాలతో ప్రభుత్వ వైద్యం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. దవాఖానాల ఏర్పాటుతో పల్లెల్లో మంచి ఫలితాలు వస్తున్నాయి. ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం. ప్రజలు పల్లె దవాఖాలను సద్వినియోగం చేసుకోవాలి.



–వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

విద్యతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : విద్యతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ నెల 30న తలపెట్టిన విద్యామహోత్సవం కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యామహోత్సవం కార్యక్రమంలో భాగంగా నల్లగొండ నియోజకవర్గంలోని 3 మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానిస్తామన్నారు. గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యామహోత్సవ కార్యక్రమంలో గాంధీ సంస్థలను భాగస్వాములను చేసినందుకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సుంకరి భిక్షంగౌడ్, జాన్‌రెడ్డి, శంకరయ్యగౌడ్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, అభిమన్య శ్రీనివాస్, గిరిధర్‌గౌడ్, గిరిబాబు, ముక్కముల నర్సింహయాదవ్, ఎం. నాగమణి, అజీజ్, జ్యోతి, వెంకట్‌రెడ్డి, కుంభం వెంకన్న, అంజయ్య, అరుణ, చంద్రశేఖరు, రాధిక, అశోక్, పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయం వద్ద భక్తుల సందడి



మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

కనగల్ : భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మహిళా భక్తులు బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈఓ జల్లేపల్లి జయరామయ్య, అర్చకులు మల్లాచారి, శ్రవణాచారి, సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, లింగస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు



నార్కట్‌పల్లి : శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజురు చేసిందని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. మండలంలోని బి వెల్లంల గ్రామంలో రూ.1. 20 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రెయినేజీలు, పలు ఆత్మగౌరవ భవనాలకు ఆదివారం వారు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తనకు రాజకీయ పునాదులు వేసిన బి వెల్లంల గ్రామ పంచాయతీని మోడల్‌గా తీర్చిదిద్దాలనేదే తన లక్ష్యమని అన్నారు. పుట్టిన ఊరు కన్న తల్లి లాంటిదని అలాంటి ఊరి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. చెప్పిన మాట ప్రకారం ఉదయ సముద్రం ప్రాజెక్టులో నీళ్ల పోయించినట్లు తెలిపారు. బి వెల్లంల గ్రామం నలువైపులా బీటీ రోడ్డు నిర్మాణం త్వరలో పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మన ఏరు–మన బడి పథకం ద్వారా బి వెల్లంల గ్రామంలో రూ.1.02 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ యానాల మాధవి అశోక్‌రెడ్డి, ఎంపీటీసీలు చిరుమర్తి యాదయ్య, పుల్లెంల ముత్తయ్య, మేకల రాజిరెడ్డి, ఉప సర్పంచ్ వెల్లంల గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విస్తరణ వేగవంతం చేయాలి

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశించారు. ఆదివారం సాయంత్రం ఆయన నకిరేకల్‌లో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. మెయిన్ సెంటర్‌లో జంక్షన్ ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. తిప్పర్తి రోడ్డు మరమ్మతులు పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఛాయా సోమేశ్వరాలయం ధర్మకర్త శివప్రసాద్ మృతి

రామగిరి (నల్లగొండ) : పానగల్ ఛాయా సోమేశ్వరాలయం ధర్మకర్త నూల శివప్రసాద్ ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించాడు. శివప్రసాద్ మృతదేహాన్ని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, ఫ్లోర్‌లీడర్ అభిమన్య శ్రీనివాస్, కౌన్సిలర్ పున్న గణేశ్, సందినేని జనార్దన్‌రావు, రావుల శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్, రమేష్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

నాణ్యతాలోపంతో రోడ్డు నిర్మాణం



రోడ్డు వేసిన మొదటిరోజే తేలిపోయిన బీటీ

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలోని రాయినిగూడెం నుంచి జొన్నలగడ్డ గూడెం మధ్య రూ.30 లక్షల పీఆర్ నిధులతో బీటీ రెన్యూవల్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఆదివారం పనులు ప్రారంభించి అర కిలోమీటర్ మేర రోడ్డు వేశారు. అయితే కాంట్రాక్టర్ నాణ్యతాలోపంతో పనులు చేస్తుండడంతో వేసిన రోజునే రాయినిగూడెం రైల్వే అండర్ పాస్ సమీపంలో రోడ్డుపై పెచ్చులూడిపోయాయి. ఈ విషయమై పీఆర్ ఏఈ రాములును వివరణ కోరగా రోడ్డు పనులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

పంచాయతీ కార్మికులతో చర్చలు జరపాలి



నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు

నల్లగొండ రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలని జీపీ కార్మికుల జేఏసీ ప్రచార కార్యదర్శి ఎల్లేష్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె ఆదివారం 11వ రోజుకు చేరింది. సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే వరకు దశల వారీగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, భద్రయ్య, అనిల్, వాణి, రాములు, భాస్కర్, శ్రీశైలం పాల్గొన్నారు.

జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

చిట్యాల : జీపీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలని టీ పీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. చిట్యాలలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, ఏళ్ళ వెంకట్‌రెడ్డి, కట్టంగూర్ మల్లేష్, పాల శివ, జంపాల వెంకన్న, బోడ శ్రీను, జిట్ట స్వామి, జలపాల నరేష్, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

వంటావార్పుతో నిరసన

మునుగోడు : సమ్మెలో భాగంగా ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికులు మునుగోడులో వంటావార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. బియ్యంతోపాటు ఇతర సరుకులను డోల్‌దెబ్బ సంఘం నాయకులు అందించారు. వంటలు చేసిన అనంతరం జీపీ కార్మికులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డోల్ దెబ్బ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మాలిగ యాదయ్య, బూడిద లింగయ్య యాదయ్య, సాగర్ల లింగస్వామి, గుంటోజు వెంకటాచారి, జీపీ కార్మికులు రెడ్డిమల్ల యాదగిరి, పందుల నర్సింహ, అచ్చమ్మ, అరుణ, యాదయ్య, సాయి, సుఖేందర్, ఎల్లయ్య పాల్గొన్నారు.

శాలిగౌరారం : పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తునన సమ్మెలో ఆదివారం ఆయన పాల్గొని కార్మికులకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కాపు రవి, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, కోకన్వీనర్ కూరాకుల వెంకన్న, మండల అధ్యక్షుడు జమ్ము రమేశ్, సాగర్, సోమన్న, దీనదయాళ్, బంగారు రాజు, అల్లె రాములు, యాదగిరి, రాజు, సయ్యద్, వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యాచరణ రూపకల్పనకే సమావేశాలు



చండూరు : భోజనాలు చేస్తున్న నాయకులు

చండూరు : బీజేపీ కార్యకర్తల ఇష్టాగోష్టిలో భాగంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి అన్ని మండలాల్లో విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ తెలిపారు. మండలంలోని బంగారుగడ్డలో బీజేపీ నాయకులు టిఫిన్ బైఠక్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొబ్బల మనోహర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సోమ నరసింహ, యాదగిరి, జనార్దన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సతీష్, నరేందర్‌రెడ్డి, ఇరిగి ఆంజనేయులు, మాదగోని నాగార్జున, పందుల సత్యంగౌడ్, ఆంజనేయులు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : బీజేపీ జాతీయ కమిటీ పిలుపు మేరకు మహాజన్ సంపత్ అభియాన్‌లో భాగంగా ఆదివారం నల్లగొండ నియోజకవర్గ పరిధిలోని గంధవారిగూడెంలో గల ఓ కన్వెన్షన్ హాల్‌లో పార్టీ నాయకులు టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, ఓరుగంటి రాములు, బండారు ప్రసాద్, గుండగోని గిరిబాబు, నూకల వెంకటనారాయణరెడ్డి, పోతెపాక సాంబయ్య, కన్మంతరెడ్డి శ్రీదేవి, నాగం వర్షిత్‌రెడ్డి, రావిరాల వెంకట్, బొజ్జ నాగరాజు, కంకనాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాల్వాచారి మృతికి సంతాపం

మర్రిగూడ : మండలంలోని తిరగండ్లపల్లి గ్రామానికి చెందిన నారోజు సాల్వాచారి శనివారం రాత్రి మాల్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆదివారం సాల్వాచారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.50వేల ఆర్థిక సహాయం అందించారు. చిన్నారుల విద్యా ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

చండూరు : రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని కోటయ్యగూడెం, కస్తాల గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ఉచిత విద్యుత్ దండగ అని అంటున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే రైతులకు రోజుకు కేవలం మూడు గంటల పాటు మాత్రమే విద్యుత్ అందిస్తారన్నారు. రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, ఎంపీటీసీ కావలి మంగమ్మ, కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, కురుపాటి సుదర్శన్ పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి



ఉపకార వేతనాలు అందజేస్తున్న నేతి విద్యాసాగర్

నకిరేకల్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదవాలని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ అన్నారు. నకిరేకల్, కట్టంగూరు, శాలిగౌరారం, కేతేపల్లి మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 6 నుంచి 10వ తరగతి, ఇంటర్ వరకు చదవిన పద్మశాలి విద్యార్థులకు రూ.80 వేల ఉపకార వేతనాలను ఆదివారం నకిరేకల్‌లోని పద్మశాలి భవనంలో పట్టణ పద్మశాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పొట్టబత్తుల పార్థసారథి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కట్టంగూరు ఎంపీపీ జెల్లా ముత్తి లింగం, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమలత, ఎంపీడీఓ బాలకృష్ణ, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నకిరేకల్ : నకిరేకల్ జెడ్పీ హైస్కూల్‌లో 2001–02 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం నకిరేకల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. 21 ఏళ్ల తరువాత వారంతా ఒకే వేదిక మీద కలుసుకుని అలనాటి స్మృతులను గుర్తుచేసుకున్నారు.

పాఠశాలల పరిరక్షణ బాధ్యత గ్రామస్తులదే

కట్టంగూర్ : ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలిల్సన బాధ్యత గ్రామస్తులదే అని విద్యా పరిరక్షణ కమిటీ నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆర్ విజయ్‌కుమార్ అన్నారు. కురుమర్తి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను విద్యార్థులు లేరనే సాకుతో మూసివేయవద్దని కోరుతూ ఆదివారం విద్యాపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందరికి విద్య అందించే బాధ్యత నుంచి తప్పుకుని విద్యను ప్రైవేటు రంగానికి అప్పజెప్పాలని చూస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు పి. వెంకులు, ప్రధాన కార్యదర్శి రత్నయ్య, ఇందూరు సాగర్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఖుర్షీద్‌మియా, టి వెంకటేశ్వర్లు, వీరయ్య ఉన్నారు.

కూలీలకు వేతనాలు పెంచాలి

నల్లగొండ టౌన్ : పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు వేతనం పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుగూరి నర్సింహ, జిల్లా అధ్యక్షుడు ఎల్ శ్రవణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు వేముల బుచ్చయ్య, రామకోటి, వెంపటి శ్రీను, ముత్తయ్య, సత్తయ్య, పెంటయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య

• గోరింటాకు పండుగ



నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని వాసవీ నగర్‌లో శ్రీ వేంకటేశ్వర ఆలయ చైర్‌పర్సన్ కందాల శోభారాణి స్వగృహంలో ఆదివారం మహిళలు గోరింటాకు పండగ జరుపుకున్నారు. అమ్మవారికి పూజలు చేశారు. గోరింటాకు మొక్కలు నాటి ప్రత్యేక పూజలు చేశారు. చేతులకు అందమైన ఆకృతులతో గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. ఈ వేడుకల్లో పీఆర్టీయూ మండల అధ్యక్షురాలు లోకసాని అనిత, కొండకిందిగూడెం సర్పంచ్ గోలి మంజుల, అరుణ, అంజలి, ముసుకు కవిత, ఇందిర, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



గురుకుల పాఠశాలలో బియ్యాన్ని పరిశీలిస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు

నల్లగొండ టౌన్ : మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలల్లో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మునుగోడు రోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా జనార్దన్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పించి పక్కా భవనాలు నిర్మించాలన్నారు. పాఠశాలకు ప్రహరీ లేనందున రాత్రి పూట పాములు, తేళ్లు వస్తుండడంతో విద్యార్థినులు తీవ్ర భయానికి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల లక్ష్మణ్‌గౌడ్, వెంకన్న, చంద్రశేఖర్, శివకుమర్, పరమేష్, మల్లేష్, మహేష్, పృథ్వీరాజ్, లింగస్వామి, యాదయ్య, పాల్గొన్నారు.

పాఠశాలలను రక్షించుకోవాలి

నార్కట్‌పల్లి : కార్పొరేట్ పాఠశాలల నుంచి బడ్జెట్ పాఠశాలలను రక్షించుకోవడం కోసం ఉన్నత విలువలతో కూడిన విద్యాబోధన చేయాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం అమ్మనబోలు గ్రామంలో ట్రస్మా మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లలను గాంధేయ మార్గం వైపు నడిపించాలన్నారు. ట్రస్మా జిల్లా గౌరవాధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి మట్ట చెన్నయ్య, మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, పుచ్చకాయల వెంకట్‌రెడ్డి, అరుణ్‌లాల్, ముద్దం నర్సింహ, ఆంజనేయులు, బీపంగి అశోక్‌కుమార్, రాధిక, మ్యాగీజాయ్ ఉన్నారు.

సంకీర్త్ రెడ్డి జన్మదిన వేడుకలు

మునుగోడు : మాజీ ఎమ్మెల్యే, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తనయుడు సంకీర్త్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మునుగోడులో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు కేక్ కట్ చేశారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ అన్వర్, సాయి, పూర్ణ, మణి, ప్రసాద్, కుమారస్వామి, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని శ్రీ కాళికామాత ఆలయ ఆవరణలో బలిపీఠం షెడ్డు నిర్మాణానికి రిటైర్డు విద్యుత్ అధికారి చంచల వెంకటరాములు ఆదివారం రూ.15,116 విరాళాన్ని ఆలయ గౌరవ అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.